22

# సిలువ యొక్క మర్మము

## రోమీయులకు 16:25-27;

## కొలస్సయులకు 1:25-28; 2:2, 3

*"నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది; ఆయన సశరీరుడ ుగా ప్రత్యక్షుడయ్యెను ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను" (1 తిమోతి 3:16).*

"మర్మము" అనేది "అర్థంకానిదని" గుర్తించరాదు (మార్మిక పారవశ్యం, స్పందనం, మాయలలో లేక దుష్ట శక్తులకు సంబంధించిన వాటిలో ఉపయోగించిన దానివలె కాక) రహస్యము మరియు మూఢ నమ్మకములకు సామాన్యమైనది ఏది లేదు. మాయలను, ఎబ్బెట్టుగా ఉన్నవాటిని, మరియు అవేశం కలిగించే విషయములను ప్రజలు ప్రేమింతురు. సత్యమును అర్థము చేసుకోవడం కంటే మనము మన ఆకాం-క్షను వెక్కిరించడములో మనం ఎక్కువ ఆశక్తి కలిగియుంటాం. సువార్త సందేశములో దేవుడు నిజమైన రహస్యమును మనకు ఇచ్చుచున్నాడు. సరళమైన మరియు దైవికమైన విషయాలకు ఎప్పుడూ ఒక రహస్యము ఉండును (వివాహములవంటివి; ఎఫెసీయులకు 5:20-33).

మనము అర్థము చేసుకోవడం కంటే సులువుగా చెప్పగలం. "మర్మము" అనునది ఒక పరిశోధనాధికారి చేత దర్యాప్తి చేసే ఏదో ఒక సంగతిని ఉద్దేశించినదికాదు. అది అర్థము యొక్క నిశ్శబ్దత కాదు, మనము అవగాహన చేసుకొనగల ఒక గొప్ప అర్థమును కలిగియున్నది. కొంత విషయమును నీవు పూర్తిగా అర్థము చేసుకొనలేకపోతే ఇంకెప్పుడ ూ దానినంతటిని నీవు అర్థము చేసుకొనలేవు అని దాని అర్థం కాదు. ఎవరూ ప్రేమను, విశ్వాసమును, న్యాయమును, లేదా మంచితనములను పూర్తిగా అర్థము చేసుకోలేరు; కాని మనము వాటియందు నమ్మకం ఉంచుతాం. మరియు వాటిని ప్రదర్శించుటకు వెతుకుతాం.

సిలువ దేవుని యొక్క గొప్ప మర్మం. ఒక చిన్న బిడ్డ దానిలోనుండి త్రాగగలడ ు; వృద్ధులు జీవితాంతం దానిని ద్యానించగలరు. ఇప్పటికి, ప్రజలకు ఒక "సూది మొన" అంత కూడా దానిని గూర్చి తెలియదు. అది "వివరించలేనిది," అయినప్పటికి దాని నిత్యమైన సత్యము యొక్క భావమును అవగాహన చేసుకొనగలము. రహస్యము సవాలుచేస్తుంది మరియు అభివృద్ధిని అనుమతించుతుంది. మత సంప్రదాయాలు

రహస్యములను కలిగియుండవు.

ఒక మర్మం మన అవగాహనను వ్యతిరేకించును మరియు అది తెలియబరచుటకు కష్టమైనది. నిత్య సూత్రములు మానవుని మాటలకంటే పెద్దవి. మనము ఎవరైయున్నామో మనకు తెలుసునని మనము ఆలోచింతుము, కాని మనము ఒక నల్లని అద్దము ద్వారా మనల్ని మనము చూచుచున్నామని చివరకు గుర్తించుదుము! (చూడు 1 కొరింథీయులకు 13:12.) మనము, "నేనెప్పుడూ దీనిని అర్థము చేసుకోలేదు!" అనే ప్రతిదిన ఆశ్చర్య స్పందనలను కలిగియున్నాం. పాప మానవుడు ఎల్లప్పుడు అవసరం లేని విషయాలలో బలంగా ఉంటాడు కాని అవసరమైన నిత్యత్వపు విషయాలలో బలహీనముగా ఉంటాడు. మనము రహస్యము మీద విజయము పొందం – దానిని ఉపయోగించుదుము, దానిలో ఎదుగుదుము, మరియు దానిని సంబరము చేసుకొందుము.

రహస్యము బయల్పాటు ద్వారా మాత్రమే అర్థము చేసుకొనబడును, తర్కం చేత కాదు. దేవుడు తెలుసుకొనబడును కాని ఊహించలేము. ఆయన ఉగ్రతను అంగీకరించనంతవరకు దేవుని యొక్క కృపను అర్థము చేసుకొనలేము. సిలువను గూర్చి మనము అర్థము చేసుకోనంతవరకు, క్రైస్తవ్యమును అర్థము చేసుకోలేము.

రహస్యము ఎక్కడైతే ఉండదో, అక్కడ ఆశ్చర్యం ఉండదు. ఆశ్చర్యం లేకుండా, నిజమైన ఆరాధన లేదు. ఒక మాయాజాలమును ఒకరు వివరించితే, అతడు మిగిలియున్న దేనిని కనుగొనడు; మనము దేవుని యొక్క రహస్యమును అంగీకరించితే, అందులో సమస్తమును కనుగొందుము!

రహస్యములు తూర్పు భాగములలోనో లేక పశ్చిమ భాగాలలోనో కనుగొనబడలేదు. దైవికమైన బయల్పాటువలన మాత్రమే రహస్యము వచ్చును. రహస్యము అనేది ఒక నిత్యత్వ రహస్యము, అది దేవునివలన మాత్రమే బహిరంగపరచబడును. ఒకప్పుడు దాచబడిన ఒక సత్యము ఇప్పుడు బయలుపరచబడినది. రహస్య విషయములు దేవునికి సంబంధించినవి ... కాని అవి మనకు బయలుపరచబడినవి. దేవుని యొక్క మర్మములను తెలుసుకొనుటకు "ప్రారంభించినవారిలో ఒకరిగా," ఉండవలసిన అవసరం లేదు లేక "రహస్య కరచాలమును" తెలుసుకొనవలసిన అవసరం లేదు.

సువార్త సందేశమే ఒక మర్మమని పౌలు చెప్పాడు (ఎఫెసీయులకు 6:19). పవిత్ర మనసాక్షి కలిగి జీవించుటకు విశ్వాసం ఒక మర్మం (1 తిమోతి 3:9). యూదులను మరియు అన్యులను ఐక్యపరచే మరియు రక్షించే క్రీస్తునందు విమోచన మర్మముతో కూడింది (ఎఫెసీయులకు 1:7–13). క్రీస్తుని గూర్చిన సత్యము లోక ఆరంభమునుండే రహస్యముగా ఉంచబడినదని పౌలు చెప్పాడు (రోమీయులకు 16:25, 26; 1 కొరింథీయులకు 2:7). "విశ్వాసమునకు విధేయులగుట" మర్మమై ఉంది (రోమీయులకు 1:5; NKJV) మర్మము బయలుపరచుట ద్వారా మనము ఏమి నమ్మవలెనో మరియు దేనికి లోబడవలెనో మనకు చెప్పును. కృపయొక్క రహస్యమును అపొస్తులులు ద్వారా మరియు ప్రవక్తల ద్వారా ఆత్మ బయలుపరచినది (ఎఫెసీయులకు 3:2–6). ఈ సత్యము, ఈ ఐక్యత, అప్పటికి ముందెన్నడు తెలియపరచబడలేదు. "క్రీస్తు మరియు సంఘము" ఒక "గొప్ప మర్మము" అని పౌలు కూడా చెప్పాడు

(ఎఫెసీయులకు 5:32). భర్తలను మరియు భార్యలను మరియు వివాహము యొక్క లోతైన భావమును తెలుపుటకు పౌలు దీనిని ఉపయోగించాడు (ఎఫెసీయులకు 5:21-33). సుందరమైనవన్నీ, జీవితంలోని గొప్పవన్నీ, మర్మములను కలిగియున్నవి.

సత్యమును గూర్చిన గొప్ప బయల్పాటులలో ఒకటి ఎఫెసీయులకు 3:9-11 నందు కనుగొనగలము. దేవుడు అన్ని వస్తువులను క్రీస్తునందు మరియు క్రీస్తు కొరకు సృష్టించాడు. సృష్టికి ముందు దేవుడు తన మనస్సులో మరియు హృదయములో ఒక సిలువను నాటుకొన్నాడు. దేవుని సంకల్పమును యేసు సిలువమీద నెరవేర్చాడు. ఆయన యొక్క రక్తముతో సంఘమును కొన్నాడు (అపొస్తలుల కార్యములు 20:28). ఇప్పుడు, క్రీస్తునందు ఆయన సంఘముచేత మాత్రమే దేవుని యొక్క సమస్త జ్ఞానము బయలుపరచబడుచున్నది. ఇది దేవుని యొక్క నిత్య సంకల్పం. పరిపూర్ణమైన జ్ఞానం లేని విధేయతను మర్మం కోరుతుంది. లేఖనముల యొక్క స్పష్టమైన సత్యములను మనము సులువుగా నమ్మి మరియు లోబడాలి మరియు ప్రతి దినము దేవుని వాక్య జ్ఞానములో పెరగవలెను! మనం గ్రహించలేని వాటిని నిరాకరించకుండుటకు మనం తగినంత నేర్చుకోవాలి.

గొప్పగా జీవించుట గొప్ప మర్మమును కోరుతుంది! అర్థం చేసుకొనుటకు ఆశ్చర్యకరమైన వాటిపై మన గాఢమైన ఉద్రేకమును కేంద్రీకరించాలి, ఉదాహరణకు, "క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానమును గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడియున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియ పరచ బడలేదు" (ఎఫెసీయులకు 3:4బి, 5).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*